THE HINDU



VIZIANAGARAM, July 12, 2012

# Biometric system launched for disbursal of wages



Chief Post Master-General Karuna Pillai has asked women engaged under MNREGP to save a part of earnings in small savings for their future needs. She said customer services, besides small savings and life insurance, in post offices had been improved.

Ms. Pillai was speaking at a meeting at Kondavelagada in Nellimarla mandal where she inaugurated the biometric system for disbursement of wages to MNREGP beneficiaries on Wednesday.

Post-master General (Business Development) K. Sandhya Rani said the bio-metric system in coordination with A.P Online was being introduced in 5,000 panchayats in nine districts in the State for disbursement of wages through post-offices to labour engaged under MNREGP. In Vizianagaram district, she said of the 3.30 lakh beneficiaries to be covered under the bio-metric system, 2.10 lakh wage earners so far were registered

సాక్షి
తెలుగు దినపత్రిక

# పింఛన్లకూ బయోమెట్రిక్ విధానం

- చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ కరుణ పిళ్లై
- కొండవెలగాడలో ఉపాధి హామీ బయోమెట్రిక్ విధానం ప్రారంభం



బయోమెట్రిక్ కార్డు అందజేస్తున్న దృశ్యం

కొండవెలగాడ(నెల్లిమర్ల), న్యూస్‌లైన్ :

డీఆర్‌డీఏ కోరిన విధంగా త్వరలోనే వివిధ రకాల పింఛన్ల చెల్లింపులు కూడా బయోమెట్రిక్ విధానం ద్వారా చేపడతామని తపాలా శాఖ చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ కరుణ పిళ్లై చెప్పారు. మండలంలోని కొండవెలగాడ గ్రామంలో జిల్లాలోనే ప్రథమంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వేతనదారులకు బయోమెట్రిక్ విధానం ద్వారా వేతనాలు చెల్లించే విధానాన్ని బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ ఇన్ఫోసిస్ సహకారంతో దేశ వ్యాప్తంగా 1.30 లక్షల గ్రామాల్లో బయోమెట్రిక్ విధానం ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు చెప్పారు. ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 450 ఖాతాల ద్వారా వేతనదారులకు రూ. 30 వేల కోట్లు వేతనాలుగా చెల్లించామని చెప్పారు. అలాగే జిల్లాలో రూ. 9 వేల కోట్లు పంపిణీ చేసినట్టు తెలిపారు. సుమారు లక్ష పోస్టాఫీసుల ద్వారా ఈ సేవలను అందించామన్నారు.

ఆరేళ్లుగా వివిధ కార్యక్రమాలను గ్రామీణాభివృద్ధి శాఖతో కలిపి చేపడుతున్నామన్నారు. మొదట్లో కేవలం ఉత్తరాల బట్వాడాకు పరిమితమైన పోస్టల్ శాఖ ప్రస్తుతం బ్యాంకింగ్, ఇన్సూరెన్సు తదితర రంగాల్లోకి కూడా దూసుకుపోతోందన్నారు. ఆ శాఖ అభివృద్ధి విభాగం చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ సంధ్యారాణి మాట్లాడుతూ ఇప్పటివరకు రాష్ట్రంలో నాలుగు జిల్లాల్లో బయోమెట్రిక్ విధానాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. త్వరలోనే అన్ని జిల్లాలకు ఈ విధానాన్ని విస్తరింపచేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో విశాఖ రీజియన్ పోస్టల్ సర్వీసెస్ డైరెక్టర్ ఉపేంద్ర, డ్వామా ఏపీడీ వెంకటేశ్వరరావు, మండల ప్రత్యేకాధికారి జ్యోతి, తహశీల్దార్ జయదేవి, ఎంపీడీఓ సుధాకరరావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సింగుబాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

## 'ఉపాధి' సొమ్ముతో పొదుపు చేయండి

ప్రజాశక్తి-నెల్లిమర్ల Wed, 11 Jul 2012, IST

ఉపాధి పనుల ద్వారా సంపా దించిన సొమ్మును పూర్తిగా ఇంటి అవసరాలకే ఖర్చు చేయకుండా కొంత మొత్తాన్ని భవిష్యత్ అవసరాల కోసం పొదుపు చేసుకోవాలని రాష్ట్ర చీఫ్ పోస్టు మాస్టర్ జనరల్ కరుణాపిళ్లై అన్నారు. పోస్టాఫీసుల సేవలను గతం కంటే విస్తృతం చేశామని, ఉత్తరాల బట్వాడాతో పాటు పొదుపు, జీవిత బీమా తదితర సేవలను కూడా అందిస్తామని తెలిపారు. ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొనే వేతనదారులకు పోస్టాఫీసుల ద్వారా బయోమెట్రిక్ పద్ధతిలో వేతనాలు చెల్లించే కార్యక్రమాన్ని బుధవారం కొండ వెలగాడలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోస్టాఫీసుల్లో పొదుపు పథకాలు చాలా ఉన్నాయని, వాటిలో పొదుప చేయడం ద్వారా వచ్చే మొత్తాన్ని పిల్లల చదువు, వైద్యం తదితర అవసరాలకు వినియోగించుకోవచ్చు నని అన్నారు. తపాలాశాఖ వ్యాపార అభివృద్ధి విభాగం పోస్టుమాస్టర్ జనరల్ కె.సంధ్యారాణి మాట్లాడుతూ రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాల్లో ఏపి ఆన్‌లైన్ సంస్థతో కలిసి బయోమెట్రిక్ ద్వారా 5వేల గ్రామ పంచాయతీల్లో ఉపాధి చెల్లింపులను చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటికే మూడువేల పంచాయతీల్లో బయో మెట్రిక్ విధానంలో చెల్లింపులు ప్రారంభించామన్నారు. ఈ జిల్లాలో 3.30లక్షల మందికి బయో మెట్రిక్ విధానంలో నమోదు చేయాల్సి ఉందని, ఇప్పటివరకు 2.10లక్షల మంది వేతనదారుల పేర్లను నమోదు చేశామని చెప్పారు. రానున్న రోజుల్లో పింఛన్ల చెల్లింపు లను కూడా బయోమెట్రిక్ విధానం లో పోస్టాఫీసుల ద్వారా అందజేస్తామన్నారు. ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ ఇన్ఫోసిస్‌తో కలిసి దేశంలో 1.30లక్షల గ్రామాల్లో బయోమెట్రిక్ చెల్లింపులు చేపట్టేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు.

రానున్న రోజుల్లో తపాలాశాఖ ద్వారా ఏటిఎం సేవలు, కోర్‌బ్యాంకింగ్ సేవలను 4వేల పోస్టాఫీసుల్లో ప్రారంభిస్తామని సంధ్యారాణి వెల్లడించారు. వచ్చే ఏడాదికల్లా వెయ్యి పోస్టాఫీసుల్లో ఏటిఎం సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. జిల్లాలో పోస్టాఫీసుల ద్వారా ఇప్పటివరకు రూ.677కోట్లు చెల్లింపులు చేశామని విశాఖ ప్రాంతీయ తపాలా సేవల డైరెక్టర్ వి.ఉపేందర్ తెలిపారు. విశాఖ ప్రాంతీయ పరిధిలో తొలిసారిగా విజయనగరంలో బయోమెట్రిక్ చెల్లింపులు ప్రారంభించామన్నారు. ఈ సందర్భంగా పలువురు కూలీలకు బయోమెట్రిక్ యంత్రం ద్వారా వేలిముద్రలు తీసుకొని వేతనాలు చెల్లించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జ్యోతి, ఎమ్డీవో సుధాకర్, డ్వామా ఏపిడి వెంకటేశ్వరరావు, తహశీల్దార్ జయదేవి, డిఆర్‌డిఎ ఏపిడి ప్రసాదరావు, మాజీ సర్పంచి సీతారామరాజు, విజయనగరం డివిజన్ తపాలా సూపరింటెండెంట్ ఎం.మురళీమోహనరావు తదితరులు పాల్గొన్నారు.